కుమ్మెరలో ప్రభుత్వ పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి
- కుమ్మెరలో పాఠశాల భవనం ప్రారంభం

నాగర్‌కర్నూల్/తాడూరు, జూన్ 27: విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి అన్నా రు. సిర్సవాడ, కుమ్మెరలో నూతనంగా నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాల భవనానికి ఎమ్మెల్యే గురువా రం ప్రారంభోత్సవం చేశారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యేకు ఘనస్వా గతం పలికారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ ప్రభుత్వం విద్యకు మొదటి ప్రా ధాన్యతనిస్తూ విద్యాభివృద్ధి కృషి చేస్తుం దని, విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యా ర్థులు సమాజంలో ఎంతస్థాయికి వెళ్లినా గర్వంగా చెప్పుకోవాలన్నారు. తాను సైతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనే చదు వుకొని ఈ స్థాయిలో ఉన్నానని గుర్తు చేశా రు. కార్యక్రమంలో ఎంపీటీసీ సంతోష్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మెఘా కంపెనీ మేనేజర్ పార్థసా రథి, కొండా నగేశ్, జెడ్పీటీసీ రోహిణి గోవ ర్ధన్‌రెడ్డి, లక్ష్మణ్‌గౌడ్, నాయకులు, విద్యా ర్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ

జిల్లా కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి గురు వారం నోట్ పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందజేశారు. అంతకుముం దు ఎమ్మెల్యేకు విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. పాఠశాల తరపున సన్మానం చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నిజాం, శ్రీనివాసులు, నగేశ్, పాపిరెడ్డి, నాయకులు దినేశ్, నాగనాజు, నానిగౌడ్, ఖాదర్ తది తరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన బోధన

చంద్రకల్‌లో ప్రభుత్వ కళాశాల గురించి తల్లిదండ్రులకు వివరిస్తున్న అధ్యాపకులు

పెద్దకొత్తపల్లి, జూన్ 27 : ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లోనే మెరుగైన బోధన అందుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో వి ద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో చేరాలని ప్రిన్సిపాల్ శేఖర్ కోరారు. పెద్దకొత్తపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో మండలంలోని చంద్రకల్ గ్రామంలో గురు వారం ప్రచారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లోనే అన్ని రకాల ఉచిత సౌక ర్యాలు ఉంటాయని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ కళాశాలల్లోనే చేర్పించా లని అవగాహన కల్పించారు. ప్రైవేట్ కళా శాలల్లో చేర్పించి వేలాది రూపాయలు నాశనం చేసుకోవద్దని సూచించారు. అన్ని సబ్జెక్టులకు సంబంధించి సీనియర్ లెక్చ రర్లు ప్రభుత్వ కళాశాలలో బోధించడానికి ఉన్నారని, ప్రతి విద్యార్థి ప్రభుత్వ కళాశాల ల్లోనే చదవాలని కోరారు. ఎంసెట్, నీట్ తదితర పరీక్షలకు సంబంధించి శిక్షణ ఇస్తా రని తెలిపారు. జూలై 1వ తేదీ నుంచి తర గతులు ప్రారంభమవుతాయని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

అంగన్‌వాడీలకు ప్రీస్కూల్ శిక్షణ

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ రాజమణెమ్మ

అచ్చంపేట రూరల్, జూన్ 27 : చిన్నా రులకు ప్రీ స్కూల్ ద్వారా విద్యాబుద్ధులు నేర్పించడానికి మండలంలోని ఐనోల్ రైతు వేదికలో అంగన్‌వాడీ టీచర్లకు గురువారం శిక్షణ ప్రారంభమైంది. కార్యక్రమానికి సీడీ పీవో దమయంతి హాజరై మాట్లాడారు. పిల్లల పెరుగుదల, బ్రెయిన్ డెవలప్‌మెం ట్, ఈసీసీఈ గురించి అంగన్‌వాడీ టీచ ర్లకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అందించిన ప్రియద ర్శిని కరదీపిక ద్వారా 'పూర్వ బాల్యదశ-పి ల్లల సమగ్ర అభివృద్ధి' అనే అంశం మీద శిక్షణ ఇస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. కార్య క్రమంలో ఏసీడీపీవో కమల, సూపర్‌వై జర్లు, రాధిక, రాజమణెమ్మ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులకు దరఖాస్తుల ఆహ్వానం

బిజినేపల్లి, జూన్ 27: పాలెం గ్రామం లోని శ్రీవేంకటేశ్వర ప్రభు త్వ డిగ్రీ కళాశా లలో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ డిగ్రీ విద్యార్థులకు బోధించేందుకు అతిథి అధ్యాపకులకు అర్హత కలిగిన అభ్య ర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ విద్యారాణి గురువారం ప్రకట నలో తెలిపారు. పొలిటికల్ సైన్స్-1, కం ప్యూటర్ సైన్స్-1, సాంస్కృతం-1, బీఏ ఎల్ తెలుగు-1, తెలుగు-1 పోస్టులకు గాను అర్హతగల అభ్యర్థులు జూలై 1వ తేదీ సాయం త్రం 4 గంటలలోపు నేరుగా కళా శాలలో పూర్తి బయోడెటాతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పీజీలో కనీసం 55 శాతం పర్సెంటేజీతోపాటు పీహెచ్‌డీ, నెట్ సెట్, బోధనా అనుభవం కలిగిన వారికి మొ దటి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొ న్నారు. ప్రతి అభ్యర్థికి ఇంటర్వ్యూ తేదీని ఫోన్ ద్వారా సమాచారం ఇస్తామని ప్రిన్సి పాల్ పేర్కొన్నారు.

రామిజామి అవార్డు స్వీకరించిన గౌతం

అవార్డు అందుకుంటున్న కోట్ల గౌతం

వంగూరు, జూన్ 27 : ప్రముఖ విద్యా వేత్త, కవి, రచయిత హెలెన్ కెల్లర్ 144వ జయంతిని గురువారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండలంలోని తిప్పారెడ్డిపల్లి గ్రామానికి చెందిన దివ్యాం గుల సంఘం జిల్లా అధ్యక్షుడు, కవి కోట్ల గౌతం దివ్యాంగుల కవిత్వం విభాగంలో హెలెన్ కెల్లర్ బదిరుల విద్యాసంస్థల వ్యవ స్థాపకురాలు శ్రీమతి రామిజామి అవా ర్డును దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య, సహారా డైరెక్టర్ రామ్ ఠాగూర్ నుంచి అందుకున్నారు. కోట్ల గౌ తం అవార్డు అందుకోవడంపై మండలాని కి చెందిన దివ్యాంగుల సంఘం నాయకు లు హర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వమే ఇస్తలేదు.. మేమేం చేయాలి..?

- హైదరాబాద్‌లోనే కరెంట్ పోతుంది.. ఇక్కడ పోదా..?
- విద్యుత్ సమస్యలపై జెడ్పీటీసీ, ఎంపీటీసీల ప్రశ్నలు
- ఎదురుదాడికి దిగిన వంగూరు విద్యుత్ ఏఈ
- మండల సభలో నివ్వెరబోయిన సభ్యులు, అధికారులు
- కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంపీటీసీలకు ఒక్కపైసా జీతం లేదని సభ్యుల ఆవేదన

వెల్దండ : మండల సర్వసభ్య సమావేశంలో సభ్యులతో వాదిస్తున్న వంగూరు విద్యుత్ ఏఈ

వెల్దండ, జూన్ 27 : ప్రభుత్వం కరెంట్, కరెంట్ స్తంభాలు ఇవ్వనిది మేమేం చేయాలంటూ సీఎం సొంత మండలం వంగూరు విద్యుత్ ఏఈ మేఘనాథ్ జెడ్పీ టీసీ, ఎంపీటీసీ అడిగిన ప్రశ్నలపై ఎదురుదాడికి దిగాడు. వెల్దండ మండల సర్వసభ్య సమావేశం గురువారం ఎంపీపీ విజయ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శాఖల వారీగా అధికారులు నివేదికలు చదివి వినిపిం చారు. ఈ క్రమంలో వెల్దండ విద్యుత్ ఏఈ అనారోగ్య సమస్యతో రాలేకపోవడంతో నివేదిక చదివి వినిపించ డానికి వంగూరు మండల విద్యుత్ ఏఈ మేఘనాథ్ సభా వేదికపైకి వచ్చాడు. దీంతో జెడ్పీటీసీ విజితారెడ్డి, సభ్యులు చక్రవర్తిగౌడ్, గుత్తి వెంకటయ్య గ్రామాల్లో కరెంట్ స్తంభాలు లేవు.. కరెంట్ సరఫరాకు నిత్యం అంతరాయం ఏర్పడుతుందని అడగ్గా.. మెల్లగా సమా ధానం చెప్పకుండా జెడ్పీటీసీ గారు వినండి.. ప్రభుత్వం నిధులు ఇస్తలేదు. మేము ఏమి చేయాలండి అంటూ జెడ్పీటీసీపై ఎదురు దాడికి దిగాడు. గత ప్రభుత్వం లాగానే కరెంట్ ఇస్తున్నాం.. హైదరాబాద్‌లోనే కరెంట్ పోతుంది.. ఇక్కడ పోదా.. వాతావరణం ఎఫెక్ట్ ఉంది ఏమి చేయామంటారు అంటు దబాయించాడు. అంగ న్‌వాడీ కేంద్రాలకు వచ్చే గుడ్లు సన్నగా నాణ్యతలేకుండా ఉన్నాయని, మురిగిపోయిన గుడ్లు సరఫరా చేస్తున్నారని ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య ఆరోపించారు. సీసీ రోడ్లు నాణ్యతగా నిర్మించడం లేదని, అధికారులు పట్టించుకో లేదని ఎంపీటీసీ చక్రవర్తిగౌడ్ ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో అధికారులదే పెత్తనం అయిందని ప్రజాప్రతి నిధులకు విలువలు లేకుండాపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ వచ్చినంక ఇంతవరకు ఎంపీటీ సీలకు ఒక్క పైసా జీతం ఇవ్వలేదని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో నిధులు లేక శానిటేషన్ కార్మికు లకు సైతం జీతాలు ఇవ్వడం లేదని వైస్‌ఎంపీపీ శాంతి సభాదృష్టికి తెచ్చారు. సమావేశంలో ఎంపీడీవో సత్యపా ల్‌రెడ్డి, ఎంపీవో సునీత, రేవంత్‌రెడ్డి, ఏవో మంజుల, పశువైద్యాధికారి శ్యాంసుందర్, డీటీ శ్రీనివాసులు, ఎం పీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, కార్యదర్శులు ఉన్నారు.

ఎంపీటీసీలను సన్మానిస్తున్న ఎంపీడీవో తదితరులు

ఎంపీటీసీలకు ఘన సన్మానం

వెల్దండ, జూన్ 27 : మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీ సభ్యులను ఎంపీడీవో కార్యాలయ అధికా రులు ఘనంగా సన్మానించారు. జూలై 3న ఎంపీటీసీ పదవీకాలం ముగుస్తుండడంతో గురువారం ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జెడ్పీటీసీ విజితారెడ్డి, ఎంపీపీ విజయ, వైస్‌ఎంపీపీ శాంతి, ఎంపీటీసీలు వెంక ట్‌రెడ్డి, మోతిలాల్, చక్రవర్తిగౌడ్, గుత్తి వెంకటయ్య, రాములు, చలిచీమల జ్యోతి, చిట్టిలను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీవో సునీత, ఏవో మంజుల, ఏఈ మహేందర్, ఏపీవో ఈశ్వ ర్‌జీ కార్యదర్శులు ఉన్నారు.

ఆయిల్‌పాం రాయితీకి నిధులు విడుదల

- ఉద్యాన, పట్టుపరిశ్రమల అధికారి చక్రపాణి వెల్లడి

నాగర్‌కర్నూల్, జూన్ 27 : నాగర్‌కర్నూల్ జిల్లాలో ఆయిల్‌పాం సాగు చేస్తున్న రైతులకు ప్రోత్సాహక రాయితీ నిధులను ప్రభుత్వం విడుదల చేసిందని జిల్లా ఉద్యాన, పట్టుపరిశ్రమశాఖాధికారి చక్రపాణి గురు వారం ప్రకటనలో వెల్లడించారు. రాయితీ నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేసేందుకు గానూ రాష్ట్ర వ్యాప్తంగా రూ.1,621.2 లక్ష ల నిధులు విడుదల చేశారన్నారు. జిల్లాలో 2022-23 సంవత్స రానికి గానూ ఆయిల్‌పాం తోట మెయింటెన్స్, అంతర్ పంటల సాగు కోసం తోట యాజమాన్యానికి రూ.కోటి 13 లక్షల 73వేల 75 మొ త్తం 668 మంది రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు. అదేవిధంగా 2023-24 మొదటి సంవత్సరం ఆయిల్‌పాం తోట మెయింటెన్స్, అంతర పంటల సాగుకోసం తోట యాజమాన్యానికి రూ.28లక్షల 87వేల 618 విడుదలయ్యాయన్నారు. మొత్తం 171మంది ఆయిల్‌పాం రైతుల ఖాతాల్లో జమ చేశామని, ఈ ఆయిల్‌పాం తోటల ప్రోత్సాహకం అం తర్ పంటల సాగుకు రూ. 2,100, ఆయిల్‌పాం తోట యాజమాన్యం కోసం రూ.2,100 మొత్తం కలిపి రూ. 4,200 ఒక ఎకరానికి చొప్పున బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని పేర్కొన్నారు. అదేవిధంగా జిల్లాలో ఆయి ల్‌పాం తోటలు, పండ్ల తోట లు, కూరగాయలు తదితర పంటలు పండించే రైతులకు సబ్సిడీపై డ్రిప్ పరికరాలను అందించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఎస్సీ,ఎస్టీ 100 శాతం సన్న, చిన్నకారు రైతులకు 90శాతం సబ్సిడీ, పెద్ద రైతులకు 80శాతం సబ్సిడీపై డ్రిప్ పరికరాలను అందించడం జరుగుతుంద న్నారు.75శాతం సబ్సిడీపై స్ప్రింక్లర్ పైపులను అందిం చనున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందు లో భాగంగా 2024-25 సంవత్సరానికిగానూ జిల్లాలో 1400ఎక రాల ఆయిల్‌పాం పంటలు, పండ్ల తోటల కు 723ఎక రాలకు, 1,289 ఎకరాల్లో స్ప్రింక్లర్ రైతులకు అందజే యనున్నట్లు చెప్పారు. అర్హత గల రైతులు రైతు పట్టాదా రు పాస్‌బుక్, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, 1బీ, పాస్ పోర్ట్‌సైజు ఫొటోను తీసుకొని మీసేవ కేంద్రా ల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యాల యంలో కేవలం డీడీ రూపంలో చెల్లించి సమర్పించా ల్సిందిగా కోరారు. యూనిట్లను దరఖాస్తుల సీనియార్టీ ప్రకారం అందించడం జరుగుతుందని వివరించారు.

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

- విద్యార్థి సంఘం నాయకుల డిమాండ్

అచ్చంపేట రూరల్, జూన్ 27 : గిరిజన విద్యార్థులకు అందించాల్సిన పాఠ్యపుస్తకాలను గోదాం నుంచి దొంగి లించి అమ్ముకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ డిమాండ్ చేశాడు. ఈ సందర్భంగా గురువారం ఆ సం ఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ పట్టణంలోని సాయినగర్ ఆశ్రమ పాఠశాలలో పనిచేసే వర్కర్లు పాఠ్య పుస్తకాలను దొంగిలించి పాత సామానులు అమ్ముకునే వారిని కిలో లెక్కన సీల్ తీయ ని పుస్తకాలను అమ్ముకున్నారని ఆరోపించారు. సంబం ధిత అధికారుల పర్యవేక్షణ లోపంతోనే వర్కర్లు ఇష్టారా జ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయ రికార్డు అసిస్టెంట్ బాలస్వామికి అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు శివ, సునీల్, ఆంజనేయులు, అభిరాం, సిద్ధార్థనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో కార్యాలయ సిబ్బందికి వినతిపత్రాన్ని అందజేస్తున్న నాయకులు

ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను సన్మానిస్తున్న జీహెచ్‌ఎం భగవాన్‌రెడ్డి

చారకొండ, జూన్ 27 : మండల కేంద్రంలో జెడ్పీ ఉన్నత పాఠశాలలో గత కొన్నేళ్లుగా పనిచేసి పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు రజిత, సరిత, సుందర్, పీఈటీ అంజయ్యలను గురువారం జీహె చ్‌ఎం భగవాన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యో గికి బదిలీ తప్పనిసరి అని, ఎక్కడ పని చేసిన సమా జంలో మంచి గుర్తింపు వచ్చే విధంగా పనిచేస్తే ఆ ప్రాం తంలో చిరస్థాయిగా నిలిచిపోతారని చెప్పారు. చాలా ఏండ్లుగా పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను చూసి విద్యార్థులు కన్నీరు పెట్టుకున్నారు. అదేవిధంగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న జీహెచ్‌ఎం భగవాన్ రెడ్డిని చారకొండ జీహెచ్‌ఎం శంకర్‌నాయక్ సన్మానిం చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమాలాకర్, రాజేందర్‌రెడ్డి, మల్లికార్జున్, జంగునాయక్, వెంకటే శ్వర్లు, యాదగిరి, గీత, ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన పీడీలు

కల్వకుర్తి రూరల్, జూన్27 : కల్వకుర్తి మండలం లోని ఆయా ప్రభుత్వ పాఠశాలలకు బదిలీపై వచ్చిన పీడీలు గురువారం బాధ్యతలు స్వీకరించారు. కల్వకుర్తి మండలంలోని గుండూరు జెడ్పీ ఉన్నత పాఠశాలకు ప్రకాశ్, తోటపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలకు పూరన్‌చంద్, తాండ్ర జెడ్పీ ఉన్నత పాఠశాలకు మోహన్, మార్చాల జెడ్పీ ఉన్నత పాఠశాలకు యాదయ్యగౌడ్, రఘుపతిపేట జెడ్పీ ఉన్నత పాఠశాలకు అంజయ్యలు విధుల్లో చేరారు. రాష్ట్ర ప్రభుత్వం పీఈటీలకు పీడీలుగా పదోన్నతిని కల్పించడంపై పీఈటీల సంఘం నాయకులు ప్రభుత్వా నికి కృతజ్ఞతలు తెలిపారు.

తోటపల్లి హెచ్‌ఎంకు ప్రొసీడింగ్స్ అందిస్తున్న పీడీ

విధుల్లో చేరిన ఉపాధ్యాయులు

తిమ్మాజపేట, జూన్ 27 : మండలంలో వివిధ ప్రభు త్వ పాఠశాలకు పదోన్నతిపై వచ్చిన ఉపాధ్యాయులు గురువారం విధుల్లో చేరారు. మండలంలోని మొత్తం 21 పాఠశాలల్లో 29మంది ఉపాధ్యాయులు చేరారు. ఇందులో తెలుగు పండితులు-10, ఉర్దూ-1, హిందీ-4, బయోసైన్స్-4, సోషల్-2,పీడీ-5, పీఎస్ హెచ్‌ఎంలు ముగ్గురు విధుల్లో చేరినట్లు ఎంఈవో శ్రీనివాసులు తెలిపారు.

రేపటినుంచి బ్రహ్మోత్సవాలు

బిజినేపల్లి, జూన్ 27: మండల కేంద్రంలోని ఆనం దగిరి లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ద్వితీయ వార్షిక బ్రహ్మో త్సవాలు శనివారం నుంచి జూలై 1వ తేదీ వరకు నిర్వ హించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గురు వారం తెలిపారు. 29న కోల్ అల్వార్ తిరుమంజనం, ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, హరికథ పారాయణం, 30న ఆలయంలో సుదర్శన హోమం, జూలై 1న ఆనం దగిరి లక్ష్మీ వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం, పూర్ణా హుతితో ఉత్సవాలు ముగియనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్న వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

మోదీ బాధ్యత వహించాలి

అచ్చంపేట రూరల్, జూన్ 27 : నీట్ పేపర్ లీక్‌పై ప్రధాని మోదీ బాధ్యత వహించాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ వి.ఛత్రూనాయక్ అన్నారు. గురువారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద జాతీయ అధ్యక్షుడు బీసీ శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కుంద మల్లికార్జున్‌తో కలిసి ధర్నాలో పాల్గొన్నారు. మోదీ ప్రభుత్వంలో అనేక అక్రమాలు జరి గాయని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని మోసం చేశారని ఆరోపించారు. కార్యక్రమంలో నల్లమల యూత్ కాంగ్రెస్ నాయకులు రాము, శ్రీనివాస్‌రాథోడ్, క్యామ మల్లయ్య, నర్సింహ, జాన్‌పాల్, గణేశ్ తదిత రులు పాల్గొన్నారు.

పత్తి పంట పరిశీలన

అమ్రాబాద్, జూన్ 27 : మండలంలోని వటవర్లప ల్లిలో సాగు చేస్తున్న పత్తి పంటలను వ్యవసాయ విస్తరణ అధికారి సీతారాం గురువారం పరిశీలించారు. ఈ సంద ర్భంగా పత్తి సాగులో పాటించాల్సిన సస్యరక్షణ చర్య లను రైతులకు వివరించారు. నత్రజని 48కేజీలు, భా స్వరం 24కేజీలు, పొటాషియం 24కేజీల చొప్పున వేసు కోవాలని సూచించారు. భాస్వరం ఎరువులను దుక్కిలో లేదా విత్తనం విత్తిన 15 రోజుల లోగా వేయాలని.. ఫలి తంగా వేరు వ్యవస్థ వృద్ధి చెంది మొక్కలు బలంగా పెరు గుతాయన్నారు. విత్తిన 30, 60, 90 రోజుల్లో నత్రజని, పొటాషియం ఎరువులను మూడు సమ భాగాలుగా చేసి మొక్కకు 5 నుంచి 7 సెంటీమీటర్ల దూరంలో వేసుకో వాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

పత్తి పంటను పరిశీలిస్తున్న ఏఈవో సీతారాం

పశువులకు టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి శివరాజ్

260 పశువులకు వ్యాధి నివారణ టీకాలు

తిమ్మాజిపేట, జూన్ 27 : పశువైద్యశాఖ ఆధ్వర్యంలో గురువారం పశువులకు లంపీస్కిన్ వ్యాధుల నివారణ టీకాలను వేశారు. మండలంలోని బాజీపూర్, వెంకాయ పల్లి, ఆవంచ గ్రామాల్లో 260 పశువులకు టీకాలను వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి శివరాజ్ మాట్లాడుతూ వ్యాధి సోకిన పశువుకు తీవ్రజ్వరం, చర్మం మీద ముద్దలుముద్దులగా వాపులు వస్తాయని తెలిపారు. అందుకే ప్రతి రైతు తమ పశువులకు వ్యాధి నివారణ కోసం తప్పనిసరి టీకాలు వేయించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది శ్రీనివాసులు, నరేశ్, తిరుపతయ్య, గోపాలమి త్రలు, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

కల్వకుర్తి రూరల్/నాగర్‌కర్నూల్ టౌన్, జూన్ 27 : కల్వకుర్తి ఆర్టీసీ డిపోలో నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్లు డిపో మేనేజర్ సుభాషిణి గురువారం ప్రకటనలో తెలి పారు. శుక్రవారం మ ధ్యాహ్నం 12 నుంచి ఒంటిగంట వరకు నిర్వహించే డయల్ డీఎం కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణంతో పాటు నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన ప్రయా ణికులు వివిధ సమస్యలను చెప్పుకోవచ్చని, అదేవిధంగా ఆర్టీసీ అభివృద్ధికి తగిన సలహాలు, సూచనలు ఫోన్9959226292 నెంబర్‌కు తెలియజేయాలన్నారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ప్రయాణికుల కోసం శుక్రవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ దేవరాజు గురువారం ప్రకటనలో తెలిపారు. శుక్రవారం సాయంత్రం 4 నుంచి ఐదు గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ప్రయాణికులు, వివిధ గ్రామాల ప్రజలు ఫోన్ 9959226288 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రను వేస్తున్న వైద్య సిబ్బంది

కల్వకుర్తి రూరల్, జూన్ 27 : 19 ఏండ్లలోపు బాలబాలికలం దరికీ నులి పురుగుల నివారణ మాత్రలు తప్పనిసరి వేయించాలని రఘుపతిపేట ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సూచించారు. రఘు పతిపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు వేసుకొని విద్యా ర్థులకు గురువారం మాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ నులి పురుగులు చిన్నారులలో ఉండడం వల్ల రక్త హీనత ఏర్పడడంతోపాటు శారీరకంగా మానసి కంగా ఎదుగుదల సరిగా ఉండదని వివరించారు. అందుకే ప్రతి చిన్నారికి నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆయా పాఠశాలల హెచ్ ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత డ్రోన్ పైలెట్ శిక్షణ

కొల్లాపూర్, జూన్ 27 : మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిం చడమే లక్ష్యంగా రత్నగిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తార ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సహకారంతో 20 రోజులపాటు హైదరాబాద్‌లో ఉచిత డ్రోన్ పైలెట్ శిక్షణ ఇస్తున్నట్లు రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీ అనుగుణంగా గ్రామాల్లో వ్యవసాయ పంట పొలాలకు క్రిమిసంహారక మందులను స్ప్రే చేయడం, సాంస్కృతిక కార్యక్రమాలను షూట్ చేయడంలాంటి వాటికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

'గృహజ్యోతి'కి దరఖాస్తు చేసుకోవాలి

కొల్లాపూర్, జూన్ 27 : గృహజ్యోతి పథకంలో జీరోబిల్లు రాని వారు దర ఖాస్తులను మున్సిపల్ కార్యాలయంలో అందజేయా లని మున్సిపల్ చైర్‌పర్సన్ రమ్యనాగరాజు తెలిపారు. కొల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లా డుతూ కొంతమందికి జీరో బిల్లు, గ్యాస్ సిలిండర్‌కు సబ్సిడీ రావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని వారు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న రసీదుతోపాటు కరెంట్ బిల్లు, గ్యాస్ బిల్లు, రేషన్‌కార్డుల జిరాక్స్‌లను కార్యాలయంలో అందజేయాలన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పెద్దకొత్తపల్లి, జూన్ 27 : మండలంలోని చిన్నకొత్తపల్లి గ్రామం లో ఇటీవల గ్రామ మాజీ సర్పంచ్ బచ్చన్నగౌడ్ తల్లి ఈశ్వరమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబాన్ని గౌడ సంఘం ఆధ్వరంలో గురువారం పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ప్రసాద్‌గౌడ్, చంద్రశే ఖర్‌గౌడ్, కుమార్‌గౌడ్, లింగస్వామిగౌడ్, భరత్‌గౌడ్ పాల్గొన్నారు.

పాఠశాలకు వాటర్ ఫిల్టర్ వితరణ

వాటర్ ఫిల్టర్‌తో దాత, ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఉప్పునుంతల, జూన్ 27 : మండలంలోని ఈరటోనిపల్లి ప్రైమ రీ స్కూల్‌కు ఎంపీట